


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231

అక్షర విజేత

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 531 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 23- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/



# తెలంగాణ సంపదపై గుంటనక్కల్లా కన్నేశారు

-మంచిగ పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట
-ఆంధ్రప్రదేశ్‌లో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడా!?
-నన్ను ఓడించి ఇప్పుడు 'కేసీఆర్ అన్నా' అంటే ఎలా!?
-కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా!?: కేసీఆర్

హైదరాబాద్, మర్కుక్, మార్చి 22 "బెల్లం ఉన్నచోటకు ఈగలు వచ్చినట్లు.. తెలంగాణను దోచుకునేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ సంపదపై గుంటనక్కల మాదిరిగా కన్నేసి ఉన్నారు. ఇప్పుడున్న పాలకులు సరిగా చేస్తలేరట. మంచిగా పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట. తెలంగాణలో వచ్చేసారి ఎన్డీఏ కూటమి రావాలని కొన్ని పత్రికలు కథనాలు రాస్తున్నాయి.



# రాజకీయ గళం కోల్పోతాం

-ఉత్తరాది ముందు ద్వితీయ శ్రేణి పౌరులమైతాం
-అడ్డుకోడానికి దక్షిణాది ఐక్య పోరాటం చేయాలి
-మరో పాతికేళ్లు సీట్లు పెంచొద్దు
-ఉన్న సీట్లతోనే పునర్విభజన.. రాష్ట్రమే యూనిట్
-అక్కడి జనాభా ఆధారంగా సీట్ల హద్దులు
-50% పెంచితే మాకు 33% సీట్లు ఇవ్వాల్సిందే
-వాటిని దక్షిణాదికి ప్రో రేటా ప్రకారం పంచవచ్చు
-జనాభా ఆధారంగా పునర్విభజనకు వ్యతిరేకం
-జేఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## నిధుల్లోనూ నష్టపోతాం

-పార్లమెంటు సీట్ల పునర్విభజనతో దక్షిణాదికి అన్ని రకాలుగా నష్టం
-ఆర్థిక నియంతృత్వం వచ్చే ప్రమాదం
-దేశంకోసం జనాభాను నియంత్రించాం..
-జీడీపీకి 36 శాతం వాటా అందిస్తున్నాం
-అయినా మనల్ని శిక్షిస్తున్నారు..
-డీలిమిటేషన్ అంటే పుండు మీద కారమే
-దేశాన్ని వెనుకబాటుకు గురి చేస్తున్న రాష్ట్రాలకు రివార్డు ఇస్తామంటారా?
-దీన్ని నిలదీయాల్సిందే: కేటీఆర్

చెన్నై, మార్చి 22 : నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గటం మాత్రమే కాదు..



## రూ.100 కోట్లతో 'సాగర్'కు సొబగులు !

-పర్యాటక అభివృద్ధికి హెచ్ఎండీఏ మాస్టర్‌ప్లాన్
-ప్రపంచ స్థాయి ఏజెన్సీ కోసం గ్లోబల్ టెండర్లు

హైదరాబాద్ సిటీ, మార్చి22 : హైదరాబాద్ మహా నగర నడిబొడ్డున ఉన్న హుస్సేన్‌సాగర్ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి పర్చేందుకు హెచ్ఎండీఏ సిద్ధమైంది. రూ.100 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ)లో అంతర్జాతీయ స్థాయి ఏజెన్సీ కోసం ఇప్పటికే గ్లోబల్ టెండర్లను ఆహ్వానించింది.

# 'యువ వికాసం'లో.. దళారుల ప్రమేయం ఉండొద్దు

-ఎక్కడికక్కడ కట్టడి చేయాలి
-పథకానికి నిధుల సమస్య లేదు: భట్టి



హైదరాబాద్, మార్చి 22 : ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న 'రాజీవ్ యువ వికాసం' పథకంలో మధ్య దళారుల ప్రమేయం ఉండొద్దని, ఈ విషయంలో అధికారులు ఎక్కడికక్కడ కట్టడి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. యువత జీవితాల్లో మార్పును తీసుకురావడానికి అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు.

# దశల వారీగా ఫీజు బకాయిలు చెల్లిస్తాం

-పదిహేను నెలల్లో రూ.829 కోట్లు చెల్లించాం
-మరో రూ.1200కోట్లకు టోకెన్ నంబర్లు ఇచ్చాం
-బీఆర్ఎస్ హయాం నాటి బకాయిలే 4341కోట్లు
-ప్రస్తుతం రూ.5520కోట్లకు పెరిగాయి: మంత్రి సీతక్క
-ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పండి: ఎమ్మెల్యే కూనంనేని
-మేము సకాలంలోనే చెల్లించాం: ఎమ్మెల్యే హరీశ్‌రావు



## ట్రంప్ గోల్డ్ కార్డుకు భలే గిరాకీ



హైదరాబాద్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ-5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు వెల్లడించారు. 5 మిలియన్ డాలర్లు (సుమారు 44 కోట్లు) చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని ఇవ్వనున్నారు. ట్రంప్ ప్రకటించిన ఈ గోల్డ్ కార్డుకు అమెరికాలో భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది.కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 1,000 గోల్డ్ కార్డులు విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హెూవర్డ్ లుట్నిక్ తాజాగా వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించినట్లు తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా 37 మిలియన్ల మందికి గోల్డ్ కార్డును కొనుగోలు చేయగల సామర్థ్యం ఉంది.

# తెలంగాణ సంపదపై గుంటనక్కల్లా కన్నేశారు

## -మంచిగ పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట
## -ఆంధ్రప్రదేశ్‌లో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడా!?
## -నన్ను ఓడించి ఇప్పుడు 'కేసీఆర్ అన్నా' అంటే ఎలా!?
## -కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా!?: కేసీఆర్

హైదరాబాద్, మర్కుక్, మార్చి 22 "బెల్లం ఉన్నచోటకు ఈగలు వచ్చినట్లు.. తెలంగాణను దోచుకునేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ సంపదపై గుంటనక్కల మాదిరిగా కన్నేసి ఉన్నారు. ఇప్పుడున్న పాలకులు సరిగా చేస్తలేరట. మంచిగా పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట. తెలంగాణలో వచ్చేసారి ఎన్డీఏ కూటమి రావాలని కొన్ని పత్రికలు కథనాలు రాస్తున్నాయి. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడా!?" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుందని, పదేళ్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు ఉన్నారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో 200 మందితో రామగుండం నుంచి ఎర్రవల్లి వరకు 180 కిలోమీటర్ల మేర 'గోదావరి కన్నీటి గోస' పేరిట పాదయాత్ర చేశారు. ఈ బృందంతో శనివారం ఎర్రవెల్లిలో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని, రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. "నోటికొచ్చిన హామీలిచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. దీనిపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్ సర్కార్ హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చేస్తుంటే 'కేసీఆర్ అన్నా ఎక్కడున్నావ్.. రమ్మం'టూ బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు నన్ను ఓడగొట్టి ఇంట్లో కూర్చోబెడితే ఏం చేయాలి? కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా సాధ్యమవుతుంది!? ఆనాడు అధికారం ఇచ్చింది ప్రజలే. ఇప్పుడు అధికారం కాంగ్రెస్ పార్టీకి ఇచ్చింది కూడా ప్రజలే. సరైన పాలకుడిని ఎన్నుకునేటప్పుడే ప్రజలు ఆలోచించాలి. భవిష్యత్తులో ప్రజలు తీర్పు దిశగా ఆలోచించాలి" అని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ శ్రేణులు పోరాడాలని, అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలని అన్నారు.

### సన్నాసులు, దద్దమ్మలు అన్నది అందుకే

ఇన్నాళ్లూ లేని నీటి గోస ఇప్పుడెందుకు వచ్చిందని మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణకు నీళ్లివ్వాలనే ప్రాధాన్యాన్ని కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడం వల్లే రాష్ట్రంలో సాగు, తాగునీటి సమస్య నెలకొందన్నారు. "ఉమ్మడి రాష్ట్ర పాలకులు మొదటినుంచీ ఈ ప్రాంత నీటి



సమస్యను ఆర్థిక సమస్యగా చూసే అవలక్షణంగా మార్చుకున్నారు. అందుకే తెలంగాణలో సాగునీటి వనరులను కల్పించలేదు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించలేని నాటి నాయకత్వం ఎంతో నష్టం చేసింది. ఆ ఆవేదనతో, వాళ్ల తెలివితక్కువతనం చూసి, ఉద్యమకాలంలో వాళ్లను దద్దమ్మలు, సన్నాసులు అని తిట్టాను. అంతే తప్ప, ఎవరిపైనా నాకు వ్యక్తిగత కోపం లేదు" అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు సాగు, తాగునీరు ఎంతో అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెనకాడకుండా ప్రజలకు నీళ్లు అందించాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణకు ప్రధాన శత్రువు కాంగ్రెస్సేనంటూ సాయుధ పోరాట కాలం నుంచి నేటిదాకా పలు సందర్భాల్లో కాంగ్రెస్ చేసిన మోసాలను వివరించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి 8 మంది, కాంగ్రెసకు 8 మంది ఎంపీలను ఇచ్చారని, వాళ్లు ఒక్క ఏకానైనా తెచ్చారా? అని ప్రశ్నించారు. అదే పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలుంటే రాష్ట్ర హక్కులను కాపాడుకునేవారని అన్నారు.

# నిధుల్లోనూ నష్టపోతాం

## -పార్లమెంటు సీట్ల పునర్విభజనతో దక్షిణాదికి అన్ని రకాలుగా నష్టం
## -ఆర్థిక నియంతృత్వం వచ్చే ప్రమాదం
## -దేశంకోసం జనాభాను నియంత్రించాం..
## -జీడీపీకి 36 శాతం వాటా అందిస్తున్నాం
## -అయినా మనల్ని శిక్షిస్తున్నారు..
## -డీలిమిటేషన్ అంటే పుండు మీద కారమే
## -దేశాన్ని వెనుకబాటుకు గురి చేస్తున్న రాష్ట్రాలకు రివార్డు ఇస్తామంటారా?
## -దీన్ని నిలదీయాల్సిందే: కేటీఆర్

చెన్నై, మార్చి 22 : నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గటం మాత్రమే కాదు.. ఆర్థికపరమైన అంశాల పరంగా, నిధుల కేటాయింపుల్లో కూడా తీవ్రమైన నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపుల్లో కూడా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశ జీడీపీకి 36 శాతం భాగస్వామ్యాన్ని అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ చెన్నైలో జరిగిన జేఏసీ సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రప్రభుత్వ వివక్ష కొత్తేమీ కాదని, ఇటీవల ఈ వివక్ష, అన్యాయం మరింత పెరిగాయని తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ప్రారంభించిన బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులన్నీ ఉత్తరాదికే పరిమితమవ్వడం ఇందుకు ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. వివక్షను పెంచేలా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకువస్తోందన్నారు. ఇప్పటికే అన్యాయానికి గురైన దక్షిణాది రాష్ట్రాలకు ఇది పుండు మీద కారం రుద్దటమేనన్నారు.



### సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం

'దేశంలో ఏ రాష్ట్రమూ మరో రాష్ట్రం మీద ఆధిపత్యం చెలాయించే పరిస్థితి ఉండకూడదు. అదే సిసలైన ప్రజాస్వామ్య స్ఫూర్తి. ఇది కేవలం ఉత్తర దక్షిణ రాష్ట్రాల వ్యవహారం కాదు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, ప్రాంతాలకు నష్టం చేకూర్చే అంశం. కేవలం జనాభా ఆధారంగా సీట్లు పెరిగితే సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉంది. మనమంతా భారతీయులం. అయితే మనందరికీ ఆయా ప్రాంతాల అస్తిత్వం ఉంది. విభిన్న భాషలు, సాంస్కృతిక అస్తిత్వాలతో కూడిన ఒక సమైక్య దేశమే భారతదేశం అన్న విషయాన్ని మనం మర్చిపోకూడదు' అని కేటీఆర్ తెలిపారు. వెనుకబడిన రాష్ట్రాలకు కేంద్రం నిధులిచ్చే అంశాన్ని తాము వ్యతిరేకించడం లేదని, నిధుల కేటాయింపులో వివక్షను మాత్రమే వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.

### నష్టంపై మాట్లాడకుంటే చరిత్ర క్షమించదు

దేశాభివృద్ధి కోసం దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను పాటించాయని కేటీఆర్ గుర్తు చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం జనాభా నియంత్రణలో విఫలమయ్యాయని, అటువంటప్పుడు ఇప్పుడు డీలిమిటేషన్‌లో ఆ రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చటం ఏ విధంగా సరైందని ప్రశ్నించారు. దేశాన్ని వెనుకబాటుకు గురి చేసిన వారికి రివార్డు ఇవ్వడం లాంటిదే ఇదని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి, భారత్ సూపర్‌పవర్ కావాలంటే.. అభివృద్ధి సాధించిన రాష్ట్రాలను ప్రోత్సహించాలిగానీ శిక్షించటం కాదని హితవు పలికారు. పరిపాలనలో, ఆర్థికాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికే ఆదర్శంగా ఉన్నప్పటికీ, తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మాట్లాడకుంటే చరిత్ర మనల్ని క్షమించదన్నారు.

### మందబలం ఆధారంగా ప్రజాస్వామ్యం నడవొద్దు

భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, అటువంటి దేశంలో ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదని కేటీఆర్ పేర్కొన్నారు. మందబలం నియంతృత్వానికి దారి తీస్తుందన్నారు. మెజారిటీ, మందబలం ఎటువంటి నియంతృత్వాన్ని సృష్టిస్తాయో.

# రాజకీయ గళం కోల్పోతాం

## -ఉత్తరాది ముందు ద్వితీయ శ్రేణి పౌరులమైతాం
## -అడ్డుకోడానికి దక్షిణాది ఐక్య పోరాటం చేయాలి
## -మరో పాతికేళ్లు సీట్లు పెంచొద్దు
## -ఉన్న సీట్లతోనే పునర్విభజన.. రాష్ట్రమే యూనిట్
## -అక్కడి జనాభా ఆధారంగా సీట్ల హద్దులు
## -50% పెంచితే మాకు 33% సీట్లు ఇవ్వాల్సిందే
## -వాటిని దక్షిణాదికి ప్రొ రేటా ప్రకారం పంచవచ్చు
## -జనాభా ఆధారంగా పునర్విభజనకు వ్యతిరేకం
## -జేఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

చెన్నై, మార్చి 22 "జనాభా దామాషా ప్రాతిపదికన పునర్విభజనను దక్షిణాది వ్యతిరేకిస్తోంది. బీజేపీ ప్రతిపాదిస్తున్న ఈ పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల్లోని మనం రాజకీయ గళం కోల్పోతాం. ఉత్తరాది మనల్ని ద్వితీయ శ్రేణి పౌరులుగా తగ్గించి వేస్తుంది. అప్పుడు ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీసగఢ్ వంటి రాష్ట్రాలు ఆధిపత్యం చెలాయిస్తాయి" అని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మనం దీనికి అంగీకరించకూడదని, దీనికి వ్యతిరేకంగా దక్షిణాది ప్రజలు, పార్టీలు, నేతలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పునర్విభజన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో ఏర్పాటు చేసిన జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పునర్విభజనపై అందరినీ ఏకతాటిపైకి తెచ్చిన స్టాలిన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ప్రధాని మోదీ మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయి విధానాన్ని పాటించాలి. మరో 25ఏళ్లపాటు లోక్‌సభ సీట్లలో ఎలాంటి మార్పు తీసుకురావద్దు. సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా పునర్విభజన చేపట్టాలి. సీట్లు పెంచవద్దు. ఉన్న సీట్లతోనే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి. 1976లో ఇందిరాగాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇలానే చేసింది. లేకపోతే, రాష్ట్రాల మధ్య రాజకీయ



అసమతౌల్యాలు వచ్చేవి. 2001లో వాజ్‌పేయి సర్కారూ దానినే పాటించింది. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాగే చేయగలరా!?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇలా పునర్విభజనకు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకోవాలని, రాష్ట్రాల్లోని జనాభా ఆధారంగా చేపట్టాలని, నగరాలు, గ్రామాల జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్ల హద్దులను మార్పు చేయాలని సూచించారు. 'ప్రొ రేటా' విధానం కూడా దక్షిణాదికి నష్టమే కలిగిస్తుందని, రాజకీయ అంతరాలను పెంచుతుందని వివరించారు. ప్రొ రేటా విధానంలో సీట్ల మధ్య తేడా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయిస్తుందని, ఒక్క సీటు కూడా కీలకంగా మారుతుందని, ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర మన దేశంలో ఉందని గుర్తు చేశారు. అందుకే, ప్రొ రేటా విధానం కూడా దక్షిణాది రాజకీయ ప్రయోజనాలకు భంగం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలను శిక్షించే విధానానికి కేంద్రం స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ నిర్మాణంలో 50 ఏళ్లపాటు అందించిన సేవలకు దక్షిణాదిని అభినందించాలని, మనకు కొంత వెనక్కి చెల్లించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాలతో సంబంధం లేకుండా చిన్న, ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సీట్లను ఏర్పాటు చేసినట్లే దక్షిణాదికి అవకాశమివ్వాలని అన్నారు.

### లోక్‌సభలో 33 శాతం సీట్లు ఇవ్వండి

"లోక్‌సభలో ప్రస్తుతం 543 సీట్లున్నాయి. వీటిలో దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య 130 మాత్రమే. ఇది మొత్తం సీట్లలో 24 శాతమే. పునర్విభజన తర్వాత ఏర్పడే నూతన లోక్‌సభలో మాకు 33 శాతం సీట్లు ఇవ్వాలనేది దక్షిణాది రాష్ట్రాల డిమాండ్. పునర్విభజనతో 50 శాతం సీట్లను పెంచాలని బీజేపీ భావిస్తే.. 272 సీట్లు పెరుగుతాయి. అప్పుడు మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్య 815 అవుతుంది. ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం.. అంటే 272 సీట్లు ఇవ్వాలి. వీటిని దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరిలకు ప్రొరేటా ప్రాతిపదికన పంచవచ్చు. మిగిలిన సీట్లను ఉత్తరాది, ఇతర రాష్ట్రాలకు కేంద్రం తన అభిమతం మేరకు పంచవచ్చు" అని సీఎం రేవంత్ ప్రతిపాదించారు. అనుకున్న దానికంటే దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్య తగ్గిస్తే అది దేశ

## దశల వారీగా ఫీజు బకాయిలు చెల్లిస్తాం
### -పదిహేను నెలల్లో రూ.829 కోట్లు చెల్లించాం
### -మరో రూ.1200కోట్లకు టోకెన్ నంబర్లు ఇచ్చాం
### -బీఆర్ఎస్ హయాం నాటి బకాయిలే 4341కోట్లు
### -ప్రస్తుతం రూ.5520కోట్లకు పెరిగాయి: మంత్రి సీతక్క
### -ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పండి: ఎమ్మెల్యే కూనంనేని
### -మేము సకాలంలోనే చెల్లించాం: ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్, మార్చి 22): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశల వారీగా చెల్లిస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు. గత 15 నెలల్లో రూ.829.12కోట్లను చెల్లించామని వెల్లడించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా శనివారం ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సీపీఐ పక్షనేత కూనంనేని సాంబశివరావు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెప్పారు. ఇప్పటికే రూ.1200కోట్ల చెల్లింపుల కోసం టోకెన్ నంబర్లు ఇచ్చామని, త్వరలోనే మరిన్ని బకాయిలు చెల్లిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందు బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ.4,341కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ బకాయిలు రూ.5520.60కోట్లకు పెరిగాయని తెలిపారు. విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దని కాలేజీలను కోరామని, బకాయిలన్నీ దశలవారీగా విడుదల చేస్తామని పేర్కొన్నారు.ఈ విషయమై హరీశ్‌రావు మాట్లాడుతూ నోట్ల రద్దు, కరోనా వంటి పరిస్థితులను ఎదుర్కొంటూనే బీఆర్ఎస్ పాలనలో ఫీజు బకాయిలను సకాలంలో చెల్లించామని తెలిపారు. ఏటా జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో బకాయిలు చెల్లించేవారమని గుర్తు చేశారు. బకాయిలు చెల్లించకపోతే కాలేజీలు ఆగమైపోతాయని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన నాటికి రూ.1508కోట్ల మేర బకాయిలు ఉన్నాయని, ఏటా ఫీజులకు రూ.2300కోట్లు అవుతాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.8వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు. ఇదిలాగే కొనసాగితే కాలేజీలు మూతపడే పరిస్థితి వస్తుందన్నారు. ఫీజు బకాయిలను ఎప్పట్లోగా, ఎన్ని వాయిదాల్లో చెల్లిస్తారో చెప్పాలని సీపీఐ పక్షనేత కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, చిన్న కాలేజీలకు జీవన్మరణ సమస్యగా మారిందన్నారు.

## 'యువ వికాసం'లో.. దళారుల ప్రమేయం ఉండొద్దు
### -ఎక్కడికక్కడ కట్టడి చేయాలి
### -పథకానికి నిధుల సమస్య లేదు: భట్టి



హైదరాబాద్, మార్చి 22 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రాజీవ్ యువ వికాసం' పథకంలో మధ్య దళారుల ప్రమేయం ఉండొద్దని, ఈ విషయంలో అధికారులు ఎక్కడికక్కడ కట్టడి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. యువత జీవితాల్లో మార్పును తీసుకురావడానికి అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. శనివారం ఆయన అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి రాజీవ్ యువ వికాసం పథకంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 59 వేలకుపైగా ఉద్యోగ నియామక పత్రాలను అందించామని, ఉద్యోగాలు రాని యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ పథకం అమలు విషయంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. పథకాన్ని ప్రారంభించడానికి ముందే.. నిధులను సమీకరించుకున్నామని, ఈ దృష్ట్యా నిధుల కొరత అన్న సమస్య ఉత్పన్నం కాదని స్పష్టం చేశారు. బ్యాంకు రుణాలతో కలుపుకొని ప్రభుత్వం రూ.9 వేల కోట్ల వరకు ఈ పథకం కోసం పెట్టుబడి పెడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖలను సమన్వయం చేస్తూ.. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి 'రాజీవ్ యువ వికాస్ మిషన్'ను ఏర్పాటు చేస్తున్నామని, ఈ మిషన్ బాధ్యతలను సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగిస్తామని చెప్పారు. శాఖల వారీగా ఈ పథకాన్ని పర్యవేక్షించడానికి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా నియమించుకోవాలని చెప్పారు. పథకానికి సంబంధించి ఏప్రిల్ 5లోగా దరఖాస్తుల స్వీకరణను పూర్తిచేసి, జూన్ 2 నుంచి 9 వరకు లబ్ధిదారులకు పథకం పత్రాలను అందజేస్తామన్నారు. యూనిట్లు పొందిన యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నారు.

## రూ.100 కోట్లతో 'సాగర్'కు సొబగులు !
### -పర్యాటక అభివృద్ధికి హెచ్‌ఎండీఏ మాస్టర్‌ప్లాన్
### -ప్రపంచ స్థాయి ఏజెన్సీ కోసం గ్లోబల్ టెండర్లు



హైదరాబాద్ సిటీ, మార్చి22 : హైదరాబాద్ మహా నగర నడిబొడ్డున ఉన్న హుస్సేన్‌సాగర్ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి పర్చేందుకు హెచ్‌ఎండీఏ సిద్ధమైంది. రూ.100 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ)లో అంతర్జాతీయ స్థాయి ఏజెన్సీ కోసం ఇప్పటికే గ్లోబల్ టెండర్లను ఆహ్వానించింది. హుస్సేన్‌సాగర్ అభివృద్ధికి సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి ల్యాండ్‌మార్క్ ఆర్కిటెక్చర్, రవాణా మార్గాలు, వాణిజ్య, నివాస అభివృద్ధి, పర్యాటక అభివృద్ధి మొదలైన ప్రదేశాలను గుర్తించనుంది.

వీధుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ చర్యలు, రవాణ-ఆధారిత అభివృద్ధి, వినోద అంశాలు, పర్యాటక సౌకర్యాలు, స్మార్ట్ స్ట్రీట్ లైటింగ్ నిఘా, భద్రత, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ల్యాండ్‌స్కేప్ డిజైన్ తదితరాలను చేపట్టనుంది. నీటి పైపులు, మురుగునీటి లైన్లు, వర్షపునీటి డ్రెయిన్లు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తారు. హుస్సేన్‌సాగర్ చుట్టూరా రద్దీని తగ్గించడానికి ప్రత్యామ్నాయ కారిడార్లు, రోడ్లు, వంతెనలు, ప్రజా రవాణా మార్గాలు, నడక మార్గాలు, సైకిల్ ట్రాక్‌లు తదితర ఈ మాస్టర్‌ప్లాన్‌లో పొందుపర్చనున్నారు. వివరణాత్మకంగా ఆర్కిటెక్చరల్ డిజైన్లను రూపొందించనున్నారు.

### నాణ్యతలో రాజీపడం: అజితేష్ కొరుపోలు

హైదరాబాద్: హైదరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన , కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద తమ ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్ భూమి పూజ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించింది. కూకట్‌పల్లిలో గతేడాది ప్రాజెక్ట్‌ను లాంచ్ చేసిన మొదటి రోజే రూ.500 కోట్ల విలువైన అమ్మకాలను ఈ కంపెనీ సాధించింది. ఏఎస్‌బీఎల్ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్ మొత్తం 6.6 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ ప్రాజెక్టులో భాగంగా 3, 3.5, 4 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్లను కట్టబోతున్నారు. పట్టణాల్లోని కుటుంబాల అవసరాలను తీర్చే విధంగా ఏఎస్‌బీఎల్ ల్యాండ్‌మార్క్‌ను డిజైన్ చేశామని కంపెనీ సీఈఓ కొరుపోలు అజితేష్ అన్నారు. ఇళ్ల నాణ్యతలో రాజీపడమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాటాదారులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## విద్యారంగానికి రేవంత్ రెడ్డి సర్కార్ చాలీచాలని బడ్జెట్

-కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గు చేటు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

విద్యారంగానికి 20 శాతం బడ్జెట్ ను కేటేస్తానని బూటకమాటలు చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ 7 శాతం బడ్జెట్ ని కేటాయించి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ గవర్నమెంట్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని, కాంగ్రెస్ గవర్నమెంట్ లో విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గు చేటు అని బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు జెర్కోని రాజు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి, యువజన విభాగం అధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపినిచ్చిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు జెర్కోని రాజు, విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదేశ్వర్, బిఆర్ఎస్వి అధ్యక్షులు మడుపు శివసాయి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజకుమార్, చింతపట్ల యుగేందర్ లను ముందస్తు అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కి పోలీసులు తరలించారు.

## శ్రీ వేద స్కూల్లో సెల్ఫ్ గవర్నమెంట్ డే...

అక్షర విజేత/పరకాల ప్రతినిధి



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్దకొడపాక లోని శ్రీ వేద పాఠశాలలో శనివారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి తరగతి గదులలో విద్యాబోధన చేశారు. అనంతరం ఉపాధ్యాయులుగా ఉన్న విద్యార్థులు సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో విలువలతో కూడుకొని ఉన్నదని, ఉన్నత మైనదని అన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా కొయ్యడ శివ, డీఈవోగా అయాన్, డిప్యూటీ డిఈఓ గా హర్షిని, ఎంఈఓగా హరిణి, ఉపాధ్యాయులుగా సాక్షిత్, కార్తీక్, హిమశ్రీ, మేఘన, హార్దిక్ కుమార్, అవంతిక, వర్షిత్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, కీర్తి పాల్గొన్నారు.

## మెగా డీ మార్ట్ గోధుమ పిండిలో పురుగులు.

-ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మార్టులపై చర్యలేవి.

-ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలి.







. అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ నాణ్యతలేని పురుగులు పట్టిన వస్తువులను అమ్ముతున్న షాపింగ్ మాల్స్ పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మంచాల్ రోడ్డులో గల మెగా డిమార్ట్ షాపింగ్ మాల్ లో శుక్రవారం ఎస్.గణేష్ గోధుమ పిండి కొనుగోలు చేశారు. మరుసటి రోజు రోటిలు చేయడానికి పిండి ఓపెన్ చేసి చూడగా అందులో అంతా పురుగులు పట్టి ఉండడం గమనించి తిరిగి షాప్ వద్దకు తీసుకెళ్లి షాపు యజమానికి చూపించగా యజమాని అయితే ఏమవుతుంది ఒకటి రెండు పురుగులే కదా అని దురుసుగా సమాధానం ఇచ్చారు అని గణేష్ ముదిరాజ్ తెలిపారు. పురుగులు తిని అనారోగ్యానికి గురి అయితే బాధితులు ఎవరని తనకు జరిగిన నష్టం మరి ఎవరికి జరగకూడదని ఉద్దేశంతో శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయమై మున్సిపల్ అధికారులు మెగా డీమార్ట్ ను సందర్శించి అక్కడున్న పిండి పదార్థాలను శాంపిల్ తీసుకోవడం జరిగింది. ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఈ శాంపుల్ ని పంపించి ఫుడ్ సెట్ అధికారుల నిర్ణయం మేరకు షాపుపై తగు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ విషయంపై మెగా డీమార్ట్ యజమానిని చరవాణి ద్వారా వివరణ కోరగా మేము నిన్న ఇచ్చిన పిండి కి ఈ పిండికి సంబంధం లేదనే విధంగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. ఈ విషయంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## కథాన్ చెరువు కట్టను తొలగించిన రియల్ ఎస్టేట్ సంస్థ యాజమాన్యం.





-ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేయాలి.

-టిఎంకెఎంకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా డిమాండ్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో నాగులమ్మ చెరువు నుండి కథాన్ చెరువు, బురుకుంట వరకు వేళ్లే కలువను అక్రమంగా కబ్జాచేసి వెంచర్ చేస్తున్న యాజమాన్యంపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి శిక్షించాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా, జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు, గౌరవ అధ్యక్షులు పూల యాదయ్య మత్స్య సొసైటీ అధ్యక్షులు కావాలి లక్ష్మయ్య కలిసి శనివారం పోల్కంపల్లి గ్రామంలోని బురు కుంట కలువ, కథన్ చెరువును సందర్శించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ కథన్ చెరువు కట్టను దేవరకొండ మూర్తి, పల్స లక్ష్మయ్య అక్రమంగా కబ్జా చేసి పెద్ద కట్టను తొలగించి ఫ్రీ కాష్ట్ తో గోడ ఎట్లా నిర్మిస్తారని ప్రశ్నించారు. ఇరిగేషన్ డిపార్ట్ మెంట్, రెవిన్యూ అధికారులు, వెంటనే వాటిని తొలగించాలని చెరువు కట్టను ఏదావిదిగా చేయాలన్నారు. కట్టను తెంచిన వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే టిఎంకెఎంకెఎస్ అధ్వర్యంలో మత్స్యకారులను ఐక్యం చేసి పగలగోడతామని హెచ్చరించారు. అదే విధంగా నాగులమ్మ చెరువు నుండి బురు కుంట వరకు ఉన్న కలువను 20 లక్షల రూపాయల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. హైడ్రా సంస్థ కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువులు కుంటల కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ చెరువుల్లో నీళ్లు పుష్కలంగా ఉంటే 110 ముదిరాజ్ మత్స్యకారుల కుటుంబాలు, 60 రైతు కుటుంబాలు ఈ జీవిస్తారని ఈ చర్యల వల్ల అ కుటుంబాలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే కథన్ చెరువు కట్టను పున:నిర్మించాలని కాల్వలను మరమ్మత్తులు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాసుల పర్వతాలు, కట్టెల శంకరయ్య, కట్టెల రాములు, కావాలి రవి, కావాలి శివక్రిష్ణ, రైతు ప్రతాపరెడ్డి, కుమ్మరి వెంకటేష్ కావాలి గోవర్ధన్, నర్సింహ్మా, బాల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఎమ్మార్వో హుకూం.

-ధ్రువపత్రాల జారీ విషయంలో బయ్యారం ఎమ్మార్వో నిర్లక్ష్య ధోరణి

-ఆర్థిక సంవత్సరం ముగింపు వంకతో రాజీవ్ యువ వికాసం పథకానికి తూట్లు

-దరఖాస్తుదారుల పట్ల దురుసుగా జూనియర్ అసిస్టెంట్,ఎమ్మార్వో ప్రవర్తన

-సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్



అక్షరవిజేత బయ్యారం

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులను ఆదుకునేందుకు వారికీ స్వయం ఉపాధి కల్పించే మార్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించారు.దీనికి విరుద్ధంగా బయ్యారం తహశీల్దార్ కార్యాలయంలో అంతా మా ఇష్టం...మేం చెప్పిందే వేదమనే రీతిలో అధికారుల ధోరణి ఉందంటే అతిశయోక్తి కాదేమో.కుల,ఆదాయ ఇతర ధ్రువీకరణ పత్రాలను జారీచేయకుండా అధికారులు అనధికార ఆదేశాలను జారీ చేస్తున్న పరిస్థితి ప్రస్తుత బయ్యారం ఎమ్మార్వో కార్యాలయంలో నెలకొంది.బయ్యారం ఎమ్మార్వో కార్యాలయంలో కుల,ఆదాయ,నివాసం వంటి ధ్రువ పత్రాల జారీలో జాప్యం వహిస్తున్నారని,సర్టిఫికెట్ జారీకి7పనిదినాల గడువుండగా...గడువు దాటినప్పటికీ సర్టిఫికెట్లు పొందలేకపోతున్నామని పలువురు దరఖాస్తుదారులు అసహనం వ్యక్తం చేశారు.ఓ పక్క ఉద్యోగావకాశాలు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ.3 లక్షల నుండి 5 లక్షల వరకు సబ్సిడీతో కూడిన ఋణ సదుపాయంతో చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల17నుండి ఏప్రిల్5వరకూ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించిన విషయం తెలిసిందే.అయితే రేషన్ కార్డుతో పాటు కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి కావడంతో మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుదారులు నిత్యం వందల సంఖ్యల్లో ధ్రువ పత్రాలకై అర్జీ పెట్టుకుంటున్నారు.కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీకై అధికారికంగా7పనిదినాల సమయం పడుతుంది.కానీ పథకం దరఖాస్తుకై వ్యవధి కేవలం15రోజులు మాత్రమే ఉండగా చివరి వారం రోజుల్లో జారీ చేసే ధ్రువపత్రాలతో ఎంత మంది లబ్ధిదారులకు లబ్ధిచేకూరుతుందోనని దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిస్థితి.ఒక్క కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల విషయంలోనే కాకుండా కళ్యాణలక్ష్మి దరఖాస్తులలోనూ అర్జీదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఆరోపణలపై బయ్యారం తహశీల్దార్ కార్యాలయంలో విచారణ చేయగా...తమను ఎటువంటి ధ్రువీకరణ పత్రాలను జారీ చేయొద్దని ఎమ్మార్వో ఆదేశించారని జూనియర్ అసిస్టెంట్ చిరంజీవి సెలవిచ్చారట.దీనిపై జూనియర్ అసిస్టెంట్ ను వివరణ కోరగా ఎమ్మార్వో ఆదేశించే వరకూ ఎలాంటి ధ్రువపత్రాలు జారిచేయడం కుదరదని దురుసుగా ప్రవర్తించారు.జూనియర్ అసిస్టెంట్ తీరును ప్రశ్నించినందుకు వెంటనే విలేకరి గురించి ఎమ్మార్వో దగ్గర...'దరఖాస్తుదారులు మా ధ్రువీకరణ పత్రాలు ఎక్కడ ఆగిపోయాయో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు' అని ఎమ్మార్వోకు తప్పుడు పిర్యాదు చేయగా నిజానిజాలు తెలుసుకోకుండా ఎమ్మార్వో విజయ 'నేనే ఆపేసా...దరఖాస్తులన్నీ నా దగ్గరే ఉన్నాయ్...ఆర్థిక సంవత్సరం ముగింపు కారణంగా బకాయిలకు సంబంధించిన పనులున్నాయి..ఈనెల 31 వరకూ ఎలాంటి ధ్రువపత్రాలు జారీ చేయడం కుదరద'న్నారు.ఇలాంటి సమయంలో ధ్రువపత్రాల జారీ చేయడం ఆపేస్తే అనేక మంది నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకంకు అనర్హులుగా మిగిలిపోవాల్సి వస్తుందని వివరించినప్పటికీ 'ఎంక్వయిరీ చేయాలి...దరఖాస్తు చేయగానే ధ్రువపత్రాలు జారీ చేయడం కుదరదు...ఏప్రిల్ మొదటి వారం తరువాతే ధ్రువ పత్రాల జారీ చేయడం జరుగుతుందని,అప్పటికప్పుడు ఇవ్వలేం ఏం చేస్తారో చేసుకోండి'అంటూ నిర్లక్ష్యంగా బదులిచ్చారు.రాజీవ్ యువ వికాసం పథకం గడువు తేదీ దగ్గరపడుతుందని,అప్పటికప్పుడు సర్టిఫికెట్ జారీ చేసినా చివరి రెండుమూడ్రోజులు సర్వర్లు మొరాయిస్తాయని వివరించినా తమకు రాజీవ్ యువ వికాసం పథకం గురించి ఎలాంటి దిశా నిర్దేశాలు లేవని,మీ దగ్గర ఏదైనా నోటిఫికేషన్ ఉంటే చూపించండంటూ వివరణ కోరిన విలేకరులకు బదులిచ్చారు బయ్యారం తహశీల్దార్.బయ్యారం తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న పరిస్థితిని శనివారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ఆయన కుల,ఆదాయ ఇతర ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడంలో ఎలాంటి ఆలస్యం వహించరాదని,ఆర్థిక సంవత్సరం ముగింపుకు సంబంధించిన బకాయిల పనులను దృష్టిలో ఉంచుకొని ధ్రువ పత్రాల జారీ లో అలసత్వం వహించడం తగదని,కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అన్ని వర్గాల వారికీ తప్పనిసరిగా అందించాలని చరవాణి ద్వారా జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాలకు నిర్దేశించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బర్

-సంక్షేమ పథకాల అమలు కోసం సిపిఎం పార్టీ పోరాడుతుంది



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జబ్బార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ లో ముఖ్యమైన ప్రాధాన్యత కలిగిన రంగాలకు బడ్జెట్ కేటాయించడం విస్మరించారని అన్నారు. కేంద్రంలో అధికారులను బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి బడ్జెట్లో ఎలాంటి నిధులు కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు. దేశంలో పెరుగుతున్న ధరలకు అనుకూలంగా బడ్జెట్ కేటాయించకపోవడం చాలా బాధాకరమని, ప్రజలకు అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఆదాయ వ్యయాల మద్య చాలా తేడా ఉందని ఆందోళన చెందారు. ప్రాధాన్యత గల విద్య, వైద్య, వ్యవసాయ, సంక్షేమ, సాగునీటి, గ్రామీణ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి లకు కేటాయించిన బడ్జెట్ చాలా తక్కువ ఉందని విమర్శించారు. సంపూర్ణంగా రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం, కొత్త ఆసరా పింఛన్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా లాంటి పథకాలను వెంటనే అమలు చేయాలని అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇప్పటిదాకా పథకాలు అమలు చేయలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు కనీసం మద్దతు ధర అమలు చేయడం లేదని, పెరుగుతున్న నిత్యవసర ధరలు అదుపు చేయడం లేదని అన్నారు.రైతులకు రుణమాఫీ చేయడానికి కుంటి సాకులు చెబుతున్న ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలకు మాత్రం సబ్సిడీ ద్వారా లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంత కూలీలను ఆదుకోవడానికి ఉపాధి హామీ పని దినాలు, కూలి రేట్లు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంపీలు అందరూ కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు తేవడానికి బిజెపి ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని సలహా ఇచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రజల దృష్టి మళ్లించడానికి కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్, హిందీ భాషను ప్రజలపై బలవంతంగా ప్రవేశపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతికపదిన పూర్తి చేయాలని, రైతులకు సాగునీరు, త్రాగునీరు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు.వివిధ కారణాలతో భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ద్వారా నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైన ఉద్యమం ప్రకటించి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణయ్య, మహబూబ్ బాషా, రవి ప్రసాద్, మండల నాయకులు బాల గౌడ్, వి.కృష్ణయ్య, ఆశన్న, ఈశ్వర్,నిరంజన్, నాగరాజ్,తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత
23 ఆదివారం మార్చి, 2025

# గ్రామ సమస్యల పై సిపిఎం ఇంటింటి సర్వే

**-గ్రామాల్లో కుంటుబడినబడిన పలు సమస్యలు**

**-పట్టించుకోని అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ డిమాండ్**



అక్షర విజేత ఎర్రుపాలెం:

గ్రామాలలో అనేక సమస్యలు కుప్పల తేప్పలప్పలుగా వ్యవస్థీకృత అస్తవ్యస్తంగా తయారయ్యిందన్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని రామపురం గ్రామంలో శుక్రవారం సిపిఎం పార్టీ ఇంటింటి సర్వేలో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగిందని గ్రామాలు చాలా అధ్వానంగా ఉన్నాయని సిపిఎం మండల కార్యదర్శి మద్దల ప్రభాకర్ రావు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలకు అనేక వల్లమాలిన హామీలు ఇవ్వటం వలన ఇల్లు లేక గుడిసెలలో రేకులు షెడ్యూల్లో మరి కొంతమంది పట్టాలు కప్పుకొని దుర్భర జీవితం గడుపుతున్నట్లు విచారణ వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు, వృద్ధాప్య ,వితంతు ,ఒంటరి మహిళ, వికలాంగులు పెన్షన్ ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని వాళ్ల జీవనస్థితిగతులు చాలా దుర్భరంగా ఉందని ఆవేదన చెందారు, గ్రామాల్లో సరైన మౌలిక సదుపాయాలు లేక, విద్యుత్ సదుపాయం లేక, త్రాగునీరు లేక అంధకారంలోని భయం భయంగా గడుపుతున్నారని, మురికి నీరు పోయే మార్గం లేక దుర్గంధం ఎదజల్లుతోందని పారిశుద్ధ్యం లోపం పడకేచిందని ఇన్ని సమస్యలతో అవస్థలు పడుతున్న రామపురం గ్రామాన్ని అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలసత్వంతో ఉంటే ఈనెల మార్చి 29న తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సగ్గుర్తి సంజీవరావు, గ్రామ శాఖ కార్యదర్శి షేక్ మస్తాన్, సిపిఎం సీనియర్ నాయకులు లగడపాటి అప్పారావు, గురవయ్య,షేక్ ప కీర్ ,శివయ్య తదితరులు పాల్గొన్నారు

# కర్నాటి నాగభూషణ్ రెడ్డి అన్నపూర్ణ దంపతుల వితరణతో అన్నదానం



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి శనివారం అన్నదానం నిర్వహిస్తున్నారు.శనివారం స్థానిక అన్నదాత కర్నాటి నాగభూషణ్ రెడ్డి అన్నపూర్ణ దంపతులచే స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు మహా అన్నదానం చేశారు. దానధర్మాలు చేయవలసిన భక్తులు మీ దాతృత్వాన్ని సేవా సమితి వారికి తెలిపినట్లైతే వారి పేరు మీద ప్రతి శనివారం అన్నదానం చేయటం జరుగుతుందని సభ్యులు తెలిపారు. ఆకటితో అలమటించి ఆవగ్యులకు దానధర్మాలు చేస్తే వారినిఆ వెంకటేశ్వర స్వామి ఎల్లవేళలా కాపాడుతాడు అన్నారు.కార్యక్రమంలో అధ్యక్షులు బొబ్బా కృష్ణ ప్రసాద్,ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి,ఉపాధ్యక్షులు ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్,కార్యదర్శి ఎల్ వి నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి చింతా కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, కాకుమానులు లీలా కృష్ణ, మాజీ ఈవో విష్ణుమూర్తి,సేవా సంస్థ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పరీక్షలు అంటే భయం లేకుండా ఇష్టంతో రాయాలి





**-ప్రతిరోజు ప్రాక్టీస్ చేయిస్తూ అర్థమయ్యే విధంగా చూడాలి**

**-ఎం ఈ ఓ బచ్చలి సత్తయ్య**

అక్షర విజేత కొండపాక

చదవడంలో రాయడంలో వెనుకబడిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిలో నైపుణ్యాలను పెంపొందించాలని కుకునూరు పల్లి మండల ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మండలంలోని హనుమాన్ నగర్,కోలోనివంపు ప్రాథమిక పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిలబస్ పూర్తి కావడంతో త్వరలోనే వార్షిక పరీక్షలు జరగనున్నాయని వాటికి విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు.చదవడం రాయడం లో వెనుకంజలో ఉన్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రోజు ప్రాక్టీస్ చేయించాలన్నారు. పిల్లల్లో పరీక్షలు అంటే భయం లేకుండా ఆహ్లాదకర వాతావరణంలోనిర్వహించాలని సూచించారు.ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తూ అన్ని అంశాలు వచ్చే విధంగా చూడాలన్నారు. అలాగే ఈ నెల 31 లోపు ఎఫ్ ఎల్ ఎన్ ఎండ్ లైన్ పరీక్షలు పూర్తిచేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## వసంతనవరాత్రి బ్రహ్మోత్సవముల వాల్ పోస్టరు ఆవిష్కరణ



శ్రీ విశ్వవసునామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి (ఉగాది) పర్వదినం 2025 మార్చి 30ఆదివారం నుండి చైత్ర శుద్ధ దశమ 2026 ఏప్రిల్ 7 సోమవారం వరకు ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రం లో బ్రహ్మోత్సవాలు జరుగుతాయని అందు నిమిత్తం వసంత నవరరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ను ప్రారంభిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ క్షేత్ర సాంప్రదాయమైన ఋగ్వేద వైదిక స్మార్తఆగమము ప్రకారం జప,అర్చన హోమాది సేవలతో ధార్మిక ఆధ్యాత్మిక, సమన్వితములతో మరియు వివిధ వాహన సేవలతో అత్యంత వైభవంగా నిర్వహించుటకు శ్రీవారు అనుజ్ఞతో వైదికోత్తములు నిర్వహించదల్చామన్నారు. ఏప్రి ల్4 చైత్ర శుద్ధ సప్తమి శుక్రవారం ఉదయం 10:30 గంటలకు శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవం జరుగునని, సాయంత్రం ఐదు గంటల నుండి జమలాపురం గ్రామ తటాకములో అంగరంగ వైభవంగా తెప్పోత్సవం నిర్వహిస్తామని భక్త మహాశయులందరూ ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా తిలకించి స్వామివారి కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని సమస్త భక్త మహాశయులకు ఆహ్వానం పలుకుతున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు,కోలాట, భజనలు, పౌరాణిక నాటక ప్రదర్శనలు ఉంటాయని వాటిని తిలకించి ఆనందంచగలరని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూమని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పోలీసు వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకురాలు విజయ కుమారి శ్రీనివాస్ శర్మ,ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# మహిళా కాంగ్రెస్ నేతల ఉద్రిక్తత.





**- తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆధ్వర్యంలో.**

**-మోదీ దిష్టిబొమ్మ దహనం చేసిన మహిళా కాంగ్రెస్ నేతలు.**

**- రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్.**

అక్షర విజేత, శంకర్ పల్లి

నగరంలోనీ బీజేపీ కార్యాలయాన్ని మహిళా కాంగ్రెస్ నేతలు ముట్టడించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు మాట్లాడుతూ 33 శాతం రిజర్వేషన్లు వస్తే మా చెల్లెలు చాలామంది ఎదురుచూస్తున్నారు. మాకు అవకాశాలు వస్తే లోకల్ బాడీ లో ఎంపీటీసీ, జడ్పీటీసీ పోటీ చేసి గెలుస్తామని తెలియజేశారు. డీ లిమిటైజేషన్ అని అడ్డుకున్నారని అన్నారు. మోది దిష్టిబొమ్మను దహనం చేసి మోది బీసీ ఎ కాదని చిత్త శుద్ధి లేదని హెద్దేవ చేశారు. వాస్తవంగా అగ్ర కులాల నాయకులు అందరూ కూడా బీసీ లను అణచి వేస్తున్నారు అని అన్నారు. మహిళా హక్కులు కాల రాస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని హెచ్చరించారు. వెంటనే 33 శాతం రిజర్వేషన్ బిల్లును ఇంప్లిమెంట్ చేయాలని కోరారు. బీసీ ల 42 శాతం రిజర్వేషన్ పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్, జిల్లా మహిళా కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి నూతన రథసారథికి శుభాకాంక్షల వెల్లువ.

**-వీరపట్నంలో కాషాయపు జెండా ఎగరవేయాలి.**

**-రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రానున్న రోజులలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిజెపి పార్టీ నూతన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నారు. రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన రథసారథిగా ఎన్నికైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని అతని నివాసంలో వీరపట్నం మునిసిపల్ బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజులలో బిజెపి పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేసి వీరపట్నం మున్సిపాలిటీలో కాషాయపు జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్యాల మహేందర్, బిజెపి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర స్వామి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల అనిల్ కుమార్, బీజేవైఎం జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ కంబలపల్లి శశిధర్, బీజేవైఎం మునిసిపల్ జనరల్ సెక్రటరీ ఆకుల సంతోష్, ముత్యాల సాయి చంద్, మైలారం శివ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కారం చేయమంటే అరెస్టు చేస్తారు

**-అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు**

**-గత ప్రభుత్వాల విధివిధానాలే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుంది**

**-సీఐటీయూ జిల్లాకమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య**



అక్షర విజేత కొండపాక

అక్రమ అరెస్టులను ఖండిస్తూ శనివారం రోజున కొండపాక మండలం దుద్దెడ గ్రామ అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య మాట్లాడుతూ మేము పాలకులం కాదు, సేవకులమని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయమంటే శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో దిగ్బంధించడం ఏంటని ప్రశ్నించారు.ఇందిరమ్మ రాజ్యం, ఇంటింటా సౌభాగ్యం, మేము ఇచ్చిన ప్రతి మాటను అమలు చేస్తాం, మాది ప్రజా ప్రభుత్వమని ప్రగాల్భాల్ చెప్పడం కాదు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు హమాలీ వర్కర్స్ పని ప్రదేశాలలో ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులకు ఎలాంటి పని భద్రత లేదన్నారు భవన నిర్మాణ కార్మికులకు ఇస్తున్న మాదిరిగా సమగ్ర చట్టాన్ని అమలు చేసి అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని ఇలాంటి అరెస్టులు చేస్తే భయపడే ప్రసక్తే లేదని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ హమాలీ బ్యాండ్ ట్రాన్స్పోర్ట్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిఐటియు నాయకులు బర్మ కొమురయ్య,ఎండి నబి బాబా, తటోజు రవీంద్ర చారి,కొమరవెల్లి కనకయ్య రాజయ్య,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

## సింగిల్ విండో చైర్మన్ సురగౌని రామన్ గౌడ్ సతీమణి గుండెపోటుతో మృతి

అక్షర విజేత వీపనగండ్ల:



వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామానికి చెందిన సింగల్ విండో చైర్మన్ సురగౌని రామన్ గౌడ్ సతీమణి రాధమ్మ శనివారం ఉదయం హైదరాబాదులోని నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ మాజీ దర్శకుడు చాపల సాయిబాబా,యువ నాయకుడు ముంత శివ యాదవ్, వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు సంతాపం తెలిపారు.

# గోవిందరావుపేట మండలం పసర లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు

**-మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం.**

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ.**



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా, రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ మాదిగ అన్నారు.పసర పట్టణ కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్ అనుబంధ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. మిఠాయిలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ పాలాభిషేకం కార్యక్రమం ఎమ్మెస్ పి ములుగు మండలం అధ్యక్షుడు అధ్యక్షుడు పసుల భద్రయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సమన్వయ నిర్వహించిన మహజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ముఖ్య అతిథిగా పాల్గొన్న బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ, “మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు.డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు.న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు.మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని ,అమరులకు జోహార్లు తెలిపారు. గౌరవ అతిథిగా ఎమ్మెస్ ఎఫ్ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ హాజరై మాట్లాడుతూ, 30 సంవత్స రాలుగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు కమిట్మెంట్ కాన్సెప్ట్ తో జాతి విముక్తి చేయడమే లక్ష్యంగా అలుపెరుగని పోరాటాలు నిత్యం ఉద్యమించరు కనుకనే అధినేత మందకృష్ణ మాదిగ గారి ఆదేశం నాయకత్వంలో ప్రభుత్వాల మెడలు వంచి 30 సంవత్సరాలుగా నిత్యం పోరాటాలు కొనసాగించామని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.అనంతరం బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు వివిధ విద్యార్థి సంఘ నాయకులకు ప్రజాస్వామిక వాదులకు మద్దతు పలికిన సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ,ఎమ్మెస్ ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షుడు పేరాల బలరాం మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు తోకల రాంబాబు మాదిగ, ఎం ఎస్ పి గోవిందరావుపేట మండల అధ్యక్షుడు భద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పంగ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎనుగందుల మొగిలి మాదిగ, తిక్క దుర్గారావు మాదిగ, సుంచు యాకోబు మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా సీనియర్ నాయకులు మస్కా రమేష్ మాదిగ, మాదిగ డాక్టర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు కొయ్యడ ఓదెలు మాదిగ, వేల్పుల సాంబయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మునిగాల సాంబయ్య మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ గడ్డం ప్రవీణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వేల్పుల సాంబయ్య మాదిగ, వేములూరి అనిల్ మాదిగ, ఇనుముల శేఖర్ మాదిగ, గడ్డం లడ్డు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.







**అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో :**

ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నెల రోజులపాటు నిర్వహించే ఉపవాసాల్లో ఇఫ్తార్ విందులో మతసామరస్యానికి ప్రతీక అని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్, మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ , ఘట్కేసర్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతు కుటుంబాలను ఆదుకోవాలి.





**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా.**

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు జిల్లాలోని, వెంకటాపురం మండలంలోని, చిరుతపల్లి గ్రామంలోని ఆదివాసి రైతు కుటుంబాలను పరామర్శించడం జరిగింది. గత నెల రోజులుగా గోదావరి తీర మండలాలైన వెంకటాపూరం, వాజేడు కన్నయ్యగూడెం,ఏటూరు నాగారం మండలాలలో సుమారు 1300 ఎకరాలలో ఒప్పంద వ్యవసాయం చేయడం జరిగిందనీ, ఆదివాసి ఇతర గిరిజన రైతులు. సింజంట, బేయరు, హైటెక్, కావేరి తదితరుల కంపెనీల జున్ను మార్పిడి విత్తనాల వలన దిగుబడి రాక అనేక మంది రైతులు నష్టాల పాలైనారని అన్నారు. ఆయా కంపెనీలు ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రయోగశాలగా ఎంచుకొని అమాయక గిరిజన రైతులను ప్రాణాలు తీస్తున్నారనీ అన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్నటు వంటి కాంగ్రెస్ ప్రభుత్వం, ములుగు జిల్లా అధికారులు స్పందించి దిగుబడి రాక నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 1,50,000 ఇవ్వాలని. చనిపోయిన కుటుంబాలకు కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని. ఆయా వ్యవసాయ క్షేత్రంలో పనిచేసిన రైతులు అయిన నాగుల సమ్మయ్య. ఖర్చులకు గౌరయ్య. ఖర్చులకు రాజమ్మ. తదితరులకు పక్షవాతం రోగా ల బారిన పడినారు అన్నారు. కావున ఈ కుటుంబాలను పరిశీలించి కుటుంబానికి 5 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని. మొక్కజొన్న మేత మేసిన పశువులు కూడా ఏడు చనిపోయిన అన్నారు. కావున అధికారులు మొద్దు నిద్ర వీడి ఏజెన్సీ ప్రాంత రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా డిమాండ్ చేసినారు. లేనిచో జిల్లావ్యాప్తంగా రైతాంగమును సమీకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా భౌలజాతి కంపెనీల విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించారు.

# ఎల్ ఆర్ ఎస్ 25% శాతం రాయితీని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి**



**అక్షర విజేత పటాన్చెరువు**

రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 25% రాయితీతో కూడిన ఎల్ ఆర్ ఎస్ ను మున్సిపాలిటీ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి కోరారు. శనివారం నాడు కమిషనర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. శనివారం నాడు 174 మంది లబ్ధిదారులు ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తు చేసుకోగా సుమారు 36 మందికి ప్రొసీడింగ్ పత్రాలను కమిషనర్ జ్యోతి రెడ్డి లబ్ధిదారులకు అందించారు. ఈనెల 31 వరకు ఉన్న ఈ యొక్క చివరి అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ పై మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇటీవల విలీనమైన గ్రామాల్లో బ్యానర్స్, మెసేజెస్, ఫోన్ కాల్స్, మైక్ ప్రచారాలను చేయించడం జరిగిందని మున్సిపాలిటీ అధికారుల బృందం, టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది సెలవు దినాల్లో కూడా పనిచేయడం పట్ల వారిని ఆమె అభినందించారు. ప్రజలకు ఎల్ఆర్ఎస్ పై ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా మున్సిపల్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాల్సిందిగా ఆమె కోరారు.

# అక్రమ ఇసుక తవ్వకం పై డైల్ 100 కు చేసిన వ్యక్తిపై -రెచ్చిపోయిన ఇసుక మాఫియా అర్ధరాత్రి బాధితుని చితకబాదిన సంఘటన








**అక్షర విజేత, తాండూరు**

అక్రమ ఇసుక రవాణాపై డయల్ 100 కు సమాచారమిచ్చిన వ్యక్తి పై ఏకంగా అర్ధరాత్రి ఇంటికెళ్లి రెచ్చిపోయిన ఇసుక మాఫియా ఓ మాజీ సర్పంచ్ అనుచరులు దాడి చేసిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీర్ శెట్టిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుల పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.తాండూరు మండలం గోనూరు - వీర్ శెట్టిపల్లి గ్రామాల మధ్య నుంచి ప్రవహిస్తున్న కాగ్నానది లో భారీగా ఉన్న ఇసుక నిల్వలను అక్రమంగా తరలిపోకుండా ఇరువురు గ్రామాల ప్రజలు గత 20 సంవత్సరాలుగా కాపాడుకుంటూ వస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం పంట పొలాలు సాగు పూర్తి కావడంతో గోనూరు- వీర్ శెట్టిపల్లి గ్రామాల భారీ ఇసుక నిల్వలపై ఇసుక మాఫియా కన్ను పడింది. ఇదే అదునుగా యాలాల మండలం అగ్గనూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బీమప్ప అతని అనుచరులైన శేఖర్, నరేందర్, నర్సింలు, వీరేశం తదితరులు రాత్రిపూట కాగ్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా వీర్ శెట్టిపల్లి గ్రామ పరిధి నుంచి శుక్రవారం అర్ధరాత్రి కాగ్నా నది ఇసుక తరలిస్తున్న విషయం తెలుసుకున్న వీర్ శెట్టిపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ మెంబెర్ పీరంగి జర్నప్ప డయల్ 100 కు సమాచారం ఇచ్చాడు.

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సి.ఐ శశిధర్ రెడ్డి



**అక్షర విజేత రామకృష్ణాపూర్**

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో రౌడీషీటర్లను పిలిపించి మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి కౌన్సిలింగ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ అందరూ సత్ప్రవర్త తోటి ఉండాలని ఎవరు కూడా లా అండ్ ఆర్డర్ ఇష్యులు చేయకూడదని ఎటువంటి భూ సెటిల్మెంట్లు ఎటువంటి పంచాయతీలు చేయకూడదు ఫీచర్లో ఎటువంటి క్రైమ్ లో ఇన్వాల్వ్ అవ్వద్దు అని చెప్పి ఇన్వాల్వ్ అయితే చాలా సీరియస్ యాక్షన్ తీసుకోబడుతుంది అని చెప్పి వార్నింగ్ ఇవ్వడం జరిగింది ఏదైనా సమాచారం ఉంటే పోలీసు వారితో షేర్ చేసుకోవాలి. అంతేగాని ఎటువంటి క్రైమ్ లో ఇన్వాల్వ్ అవ్వద్దు సత్ప్రవర్తన కలిగిన వారు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని చెప్పి ఎవరైతే సత్ప్రవర్తన తోటి కలిగి ఉంటారు వారి శిట్లు తొలగించబడతాయి అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జి రాజశేఖర్ పాల్గొనడం జరిగింది.

## జీవకోటికి ప్రాణధారం నీరు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి.

### -వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు.

### -అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

జీవకోటికి నీరే ప్రాణధారమని వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు అన్నారు. అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్క రించుకొని వెంకటాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కాగా, ఈ కార్యక్రమానికి తహసీల్దార్ గిరిబాబు ముఖ్య అతిథులుగా హాజరై చలివేంద్రంను ప్రారంభించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ గిరిబాబు మాట్లాడుతూ.. నీరు లేనిదే, జీవం లేదని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి బొట్టు ను ఒడిసి పట్టాలని పేర్కొన్నారు.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ పనుల నిమిత్తం కార్యాలయం కి వచ్చే మండల ప్రజల కోసం తహసీల్దార్ కార్యాలయం లో చలి వేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్. ఐ విజేందర్ తోపాటు, కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## ముల్లుమెట్ట గ్రామంలో ఫారం పాండ్స్ నిధులతో చెరువు శంకుస్థాపన



**అక్షర విజేత న్యూస్ హుకుంపేట:**

అల్లూరి జిల్లా హుకుంపేట మండలం తడిగిరి పంచాయితీ గల ముల్లుమెట్ట గ్రామంలో ఫారం పాండ్స్ నిధులతో చెరువు శనివారం శంకుస్థాపన చేశారు .తడిగిరి పంచాయితీ సర్పంచ్ పి రంజిత్ కుమార్ వైస్ సర్పంచ్ కె రామారావు లు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంతో తడిగింది పంచాయతీ పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు చెయ్యడం జరుగుతుంది ప్రజలకు ఉపయోగపడే ఫారం పాండ్స్ నిర్మించి నీటి వసతి మెరుగుపచాలని ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఈ కార్యక్రమంలో వి ఆర్ పి లు పి చందర్ రావు సుబ్బారావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులు ప్రారంభం



**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో మిగిలిన రోడ్డు పనులకు5 లక్షల సిసి రోడ్ పనులు శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని నారాయణ, గ్రామస్తులు గడ్డమీది నారాయణ, కూస రవి, బత్తిని మల్లయ్య, ఏనుగుల పర్శరాములు,కాముటం లాస్మయ్య, చెర్ల మల్లయ్య, పుదారి మల్లయ్య, అంజయ్య, బత్తిని భూమయ్య, గడ్డమీది వీరేశం, బత్తిని స్వామి, మిన్ రెడ్డి, మంతెన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు




**అక్షర విజేత ఇల్లంతకుంట:**

బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులతో పాటు ఏఐఎస్ఎఫ్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లోకి తరలించారు ఈ సందర్భంగా వారు మాట్నాడు తూ ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదనీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇలాంటి అరెస్టుల వాళ్ళ ప్రతిపక్షాల గొంతు నొక్కడం తప్ప మరేమీ లేదని అన్నారు ప్రజల తరపున ప్రభుత్వాన్ని అడుగుతే అక్రమ అరెస్టులు చేయడం ఏంటి అని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో జారీ చేసిన సర్కులర్ ను వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు ముందస్తు అరెస్టు అయినా వారిలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు బుర్ర సూర్య గౌడ్ ఎంద్ర చందన్, గుంటి మధు, ఏఐఎస్ఎఫ్ నాయకులు మంద అనిల్, బండారి చందు, ఆదిత్య తదితరులు ఉన్నారు.

# ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో హైదరాబాదు సన్ రైజర్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్-2025.

### -250 మంది పోలీస్ మారి బందోబస్తు తో ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో ప్రెస్ మీట్ లో రాచకొండ సీపి సుధీర్ బాబు...

**అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో బీ**

ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేజియంలో ఆదివారం మధ్యాహ్నం 3.00 గంటలకు జరిగే హైదరాబాదు సన్ రైజర్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ కి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్టు రాసుకున్న సిపి సుధీర్ బాబు తెలిపారు. వివిధ విభాగాల చెందిన మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్టేడియంలో 39,,000 మంది కూర్చునే సామర్థ్యం కలిగి ఉందని, స్టేడియం పరిసర ప్రాంతాల్లో 450 సీసీ కెమెరా ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ప్రజలు పోలీస్ సిబ్బంది సూచించిన మార్గాలలోనే వెళ్లాలన్నారు. ఎవరైనా బ్లాకులో టికెట్ వికరిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీసీటీవీ కెమెరాలతో నిగా పెట్టినట్లు ఆయన తెలిపారు. మ్యాచ్ మధ్యలో ఎవరు స్టేడియంలోనికి రాకూడదని సూచించారు. వాహనాల పార్కింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసామని బస్సు,మెట్రో రైల్ నడిచే సమయంలో




మార్పులు చేయమని సిపి తెలిపారు. స్టేడియం లోకి ల్యాబ్ ట్యాబ్లు, వాటర్ బాటిల్లు, బ్యానర్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, హెల్మెట్లు బ్యాగులు, సిగరెట్లు, బయటి ఆహారం నిషేధమని సిపి తెలిపారు.

# కల్తి మద్యం తో ఎక్సైజ్ అధికారులకు ''మామూలే ''నట

**అక్షర విజేత నల్లబెల్లి**

నల్లబెల్లి మండలములో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు చోద్యం చూస్తున్న ఎక్సైశాఖ అధికారులు.గ్రామాల్లోని బెల్ట్ షాపులో కల్తీ మద్యం దందా, గ్రామాలలో బెల్ట్ షాపులే మద్యం షాపు యజమానులకు టార్గెట్ గా నడుస్తున్న కల్తీ వ్యవహారం. ఒక రకమైన మధ్యని కొరత సృష్టించి అదే మద్యాన్ని కల్తీ చేస్తూ గ్రామాల్లోనే బెల్ట్ షాపులకు తరలిస్తున్న వైనం. వైన్ షాపు నుండి తీసుకెళ్లేటువంటి మద్యం బాటి లకు ఆ షాప్ యొక్క స్టిక్కర్ ఉంటుంది .కానీ ఇవేమీ పట్టించుకోకుండా చిక్కర్లేకుండా విక్రయాలు చేస్తూ కల్తీ మద్యం దందా చేస్తున్నారు. కొన్ని బాటిల్లకు స్టిక్కర్ వేస్తూ మరికొన్ని మద్యం సీసాలకు స్టిక్కర్ లేకుండా విక్రయించడం వెనక మతలబు ఏమిటి?కేవలం ఐబి బాటిల్ లోకి మాత్రమే స్టిక్కర్ లేకుండా విక్రయించడం వెనుక అంతర్యం ఏంటి. కల్తి మధ్యాహ్నం గ్రామాల్లోని బెల్ట్ షాపులు తరలిస్తుండడంతో గ్రామంలోని మద్యం తాగి తమ ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్న వైనం నల్లబెల్లిలో చర్చ జోరుగా సాగుతుందనీ.వైన్ షాప్ ముగింపు సమయం దాటిన తర్వాత వచ్చే మద్యం ప్రియులకు, దొడ్డి దారిన కల్తీ మద్యం ఇస్తూ వైన్ షాపు యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. స్టిక్కర్ లేకుండా బెల్ట్ షాపులకు మద్యం బాటీలు విక్రయిస్తుండగా స్టిక్కర్లేకుండా వినిపిస్తున్నారని బెల్ట్ షాపులు వారు ప్రశ్నించగా కొన్ని ఇలాగే అమ్మాలని లేకుంటే నీకు మద్యం ఇవ్వమని బెల్ట్ షాపుల వారికి చెబుతున్నారు. ఇది




ఎక్సైజ్ శాఖ మనకు ఆర్డర్ చేశారని అదే విధంగా అమ్మాలని లేకుంటే నీ షాపు ను ఎక్సైజ్ శాఖ వాళ్ళు పట్టుకుంటారని బెదిరిస్తూ కల్తీ మద్యంతో సాగిస్తున్నారని నల్లబెల్లి మండలంలో జోరుగా చర్చ సాగుతుంది. కల్తి మద్యాన్ని అరికట్టవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులే ఇలాంటి పనులకు ఓడి కడుతున్నారా అని పలువురు వాపోతున్నారు.

# ఉపాధి హామీ పనులలో భాగంగా సాగునీటి చెరువుల (ఫార్మ్ పాండ్) ప్రారంభోత్సవం



**అక్షర విజేత రాజవొమ్మంగి**

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం సూరంపాలెం గ్రామపంచాయతీలో సాగునీటి చెరువుల( ఫార్మ్ పాండ్) ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు పెద్దిరాజు, మండల పరిషత్ అధ్యక్షురాలు గోము వెంకటలక్ష్మి ,జడ్పిటిసి సభ్యురాలు వడుగుల జ్యోతి, మండల పరిషత్ అధికారి యాదగిరీశ్వరరావు హాజరు అయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి చెరువుల (ఫార్మ్ పాండ్)నిర్మాణం యొక్క



ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు రైతులకు సాగునీటి చెరువుల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు గ్రామంలో సాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరచడం రైతులకు వ్యవసాయానికి అవసరమైన నీటిని అందించడం భూగర్భ జలాలను పెంపొందించడం ముఖ్య ఉద్దేశం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఓ రెడ్డి బాబు జూనియర్ ఇంజనీరు ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# సమాజ అభివృద్ధికి సువెన్ ఫార్మా సేవలు అభినందనలు.

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, టై,బెల్ట్, షూ లు సువెన్ ఫార్మాస్యూటికల్స్ వారు అందించడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధి 6వ వార్డు దాసాయి గూడెంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 40 మంది విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, షూ, టై, బెల్ట్ లు సువెన్ ఫార్మాస్యూటికల్స్ వారి సహకారంతో అక్షర పౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు.పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యను అందించి గ్రామ ప్రజల సహకారంతో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం తీవ్ర కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు,సి ఎస్ ఆర్ ఇంచార్జ్ మూర్తి,



హెచ్ ఆర్ హెడ్ వెంకటరమణ, పివి రమణ, ఎంవి రమణ,డిప్యూటీ మేనేజర్ సైదులు, క్యాప్షన్ మేనేజర్ జీవన్ నాయక్,6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డి,అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు యాస శృతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్,ఉపాధ్యాయులు విశ్వబాల,నాగమణి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టిపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా పాలడుగు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పాలడుగు పరశురాం నియమితులయ్యారు.సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టిపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నగరిగారి ప్రీతం హైదరాబాద్ లోని తన కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించిన్నట్లు పరశురాం శనివారం జిల్లా కేంద్రంలో తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీకి సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.పార్టీని నమ్ముకుని పని చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పిన టీపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాటలు తన నియామకంలో నియమయ్యాయని అన్నారు. అందుకు మహేష్ గౌడ్ కి,సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.అందుకు తనపై ప్రీతం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సంధర్భంగా తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,సహచర మిత్రులకు, కృతజ్ఞతలు తెలిపారు.



# పియం కుసుమ్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-పి యమ్ కుసుమ్ పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన**

**-జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ప్రధాన్ మంత్రి కిసాన్ ఉర్జా సురక్షా ఉత్తాన్ మహాభియాన్ యోజన పథకం ద్వారా తెలంగాణలో ప్రభుత్వం రైతులకు స్వచ్ఛమైన విద్యుత్‌ను అందజేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.శనివారం టి జి ఎస్ పి డి ఎస్ యల్ సర్కిల్ కార్యాలయం, సూర్యాపేట నందు జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పి యమ్ కూసుమ్ పథకం పై అవగాహన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పి యమ్ కూసుమ్ పథకం ద్వారా సౌరశక్తి ఆధారిత సాగు పంపులు, గ్రిడ్-కనెక్టెడ్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సహాయం చేస్తుందని తెలిపారు. పి యమ్ కూసుమ్ ఎ కాంపొనెంట్ ద్వారా 500 కిలోవాట్ల నుంచి 2 మెగావాట్ల సామర్థ్యంతో గ్రిడ్-కనెక్టెడ్ సోలార్ విద్యుత్ ప్లాంట్లు వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.దీని కొరకు 3 కోట్ల రూపాయలు వరకు ఖర్చు అవుతుందని దీనిలో 70 శాతం వరకు బ్యాంక్ లోన్ ఇప్పిస్తామని, 30 శాతం సొంతంగా ఏర్పాటు చేసుకోవాలని



తెలిపారు.రైతులు, రైతు సంఘాలు, సహకార సంఘాలు, పంచాయతీలు, ఫపోస్ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజషన్స్) ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.ఇప్పటివరకు జిల్లాలో 286 రిజిస్ట్రేషన్స్ వచ్చాయని సోలార్ పవర్ జనరేటర్స్ నుండి యూనిట్ కి 3.11 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని ఒక్కసారి అగ్రిమెంట్ చేసుకుంటే 25 సంవత్సరాలు చెల్లుతుందని వివరించారు.ఈ సమావేశంలో ఎస్ ఈ ఫ్రాంక్లిన్, డి ఈ టెక్నీకల్ దాలి నాయుడు, డి ఈ ఆపరేషన్ శ్రీనివాస్, యల్ డి యమ్ బాపూజీ, టి జి ఆర్ ఈ డి సి ఓ నుండి విక్రమ్, అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు మద్యం, పొగాకు ఉత్పత్తులు అమ్మవద్దు.

**- బహిరంగంగా మద్యం, సిగరెట్ తాగితే చట్టపరమైన చర్యలు తప్పవు.**

**- నిషేధిత గుట్కా అమ్మవద్దు.**

**- ఇలాంటివి చూసి పిల్లలు కూడా నేర్చుకునే అవకాశం ఉన్నది.**

**- ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత ఉండాలి.**

**- కె. నరసింహ, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

బహిరంగంగా మద్యం తాగడం, ధూమపానం (సిగరెట్) చేయడం, ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మడం, లాంటివి చట్టరీత్య నేరం అని జిల్లా ఎస్పీ నరసింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపినారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా నిఘా ఉంచాం అని, అక్రమ సిట్టింగ్ లు, బహిరంగంగా మద్యం తాగడం, సిగరెట్ తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని ఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మకాలు చేయవద్దని, ఇలాంటి వాటికి పిల్లలు అలవాటు పడి తప్పుడు మార్గం లోకి వెళ్ళే అవకాశం ఉన్నది అని గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలని, ఇలాంటివి బహిరంగంగా చేయడం మానుకోవాలని అన్నారు. బహిరంగంగా మద్యం తాగడం ఎదుటివారికి ఇబ్బంది కరంగా ఉంటుందని, ఇలాంటివి చేయడం బాధ్యతగల పౌరుల లక్షణం కాదు అన్నారు. పట్టణ న్యూసెన్స్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తాం అన్నారు.మైనర్ పిల్లలకు మద్యం, పొగాకు ఉత్పత్తుల లాంటి మత్తు పదార్థాలను అమ్మవద్దు అని హెచ్చరించారు. వీటి వల్ల పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడి నేరాలకు



పాల్పడే అవకాశం ఉన్నదని, పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని అని ఎస్పీ నరసింహ గుర్తు చేశారు.

# 23 ఏళ్లకే దేశభక్తి పెంచుకొని బ్రిటిష్ వాళ్ళను తరిమికొట్టిన గొప్ప నాయకుడు భగత్ సింగ్

అక్షర విజేత బూర్గంపాడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం సెంటర్లో సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో గుంటుక కృష్ణ అధ్యక్షతన భగత్ సింగ్ 94వ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, భగత్ సింగ్ దేశం కోసం లౌకిక రాజ్యాంగం కోసం బ్రిటిష్ వాళ్ళని ఊపిరి మెస్సులకొండ ఉద్యమాల ద్వారా పెద్ద ఎత్తున యువ కెరటాలు వెలిసిపడ్డాయి మన దేశంని విచ్ఛిన్నం చేయడానికి జాతీయ అసెంబ్లీలో బ్రిటిష్ వాళ్లు మన దేశ ప్రజల్ని బతికే పరిస్థితి లేకుండా చేయాలనే. బ్రిటిష్ వారి కుట్రలోని బాంబులు వారిపై వేయటం వల్ల భగత్ సింగ్ ని జైలు పాలు చేసి 1931న ఉరి తీయటానికి పూనుకున్న బ్రిటిష్ ప్రభుత్వం ఆనాడు నా ప్రాణం ప్రజల కోసం దేశం కోసం ఎన్నిసార్లైనా ఉరితాడుకి వేలాడుతానని గొప్ప ఆశయంతో ఉరితాడుని ముద్దాడి ప్రాణాల్ని వదిలారు. అలాంటి త్యాగమూర్తులు త్యాగాలని ఈనాడు యువతరం ముందుకు రావాల్సిన అవసరం ఉంది అలాంటి భగత్ సింగ్ తన చిన్నతనంలోనే దేశభక్తి కమ్యూనిస్టు భావాలు కలిగిన భగత్ సింగ్ 23 ఏళ్లకే ప్రాణాల్ని కోల్పోయాడు. అతనితోపాటు రాజు గురు సుఖదేవ్



ప్రాణాలు అర్పించిన వారిలో ఉన్నారు అందుకోసం భగత్ సింగ్ ఆశయాలని ముందుకు తీసుకొని యువతరం ఎదగాలని ముందుకు రావాలని అన్నారు,ఈ కార్యక్రమంలో సాయి. శ్రీనివాసు.తన్నీరు లక్ష్మీనారాయణ. రామయ్య.తాటికొండ కృష్ణ. నరేష్.నాగేశ్వరావు. జోగారావు కోటి.తదితరులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధ జుంటుపల్లి శ్రీ రామస్వామి ఆలయ టెండర్లు పూర్తి





అక్షర విజేత, తాండూరు

తాండూరు నియోజకవర్గం యలాల మండల పరిధిలోని ప్రసిద్ధ జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల కొబ్బరికాయ, లడ్డు, పులిహోరా వేలం టెండర్లు శనివారం దేవాలయ ప్రాంగనంలో ఆలయ చేర్మన్ శ్యాం సుందర్ రావు, మేనేజర్ రాజేందర్రెడ్డి సమక్షంలో పూర్తయ్యాయి. అనంతరం వారు మాట్లాడుతూ... గత సంవత్సరం కొబ్బరికాయల వేలం ద్వారా దూ.1లక్షల 85 వేలు, లడ్డు, పులిహోరా వేలం ద్వారా దూ.1లక్షల 55 వేలు ఆదాయం అభించిందన్నారు. ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో కొబ్బరికాయల వేలం ద్వారా దూ.2 లక్షల 50 వేలకు చల్లా శ్రీనివాస్, లడ్డు, పులిహోరా వేలం ద్వారా దూ.2 లక్షల 65 వేలకు ఏల్పటి మల్లప్ప, ప్రసాద్ గౌడ్, కావలి పకీరప్ప, వడ్డె రాజులు సొంతం చేసుకున్నారన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే దేవాలయానికి టెండర్ల రూపేనా రూ. 1 లక్ష 75 వేల ఆదాయం అధికంగా అభించిందన్నారు. అనంతరం తాండూరు పట్టణంలోని శ్రీరామ సైకిల్ స్టోర్ యజమాని భీంశెట్టి సుధాకర్ పద్మశ్రీ రూ.80 వేల విలువగల హుండీని దేవాలయానికి అందించారు.

# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట పట్టణం ఖమ్మం రోడ్ లో ఉన్న మదర్సా దారుల్ ఉలూమ్ విద్యార్థులతో మస్జిద్ ఏ మాగఫిరా లో ఇంగ్లీష్ మీడియం కార్పొరేట్ పాఠశాలలు మరియు కళాశాలలకు దీటుగా ఈరోజు సాయంత్రం ఇఫ్తార్ విందు సమయంలో ప్రేమాభిమానాలు మరియు కానుకలు ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకునే ఈద్ ముబారక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్ద ముఫ్తి అబ్దుల్ కాఫీ అస్రార్ సాబ్ మాట్లాడుతూ ఈ పవిత్ర మాసంలో ప్రతి ఒక్కరూ రాగద్వేషాలను కోపతాపాలను విడినాడి, ప్రతి ఒక్కరూ ప్రేమాభిమానాలతో ఒకరినొకరు పలుకరించుకుంటూ చిరు కానుకలను ఇచ్చిపుచ్చుకునే సాంప్రదాయాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. మరి ముఖ్యంగా ముస్లిం మహిళలు మరియు యువతులు మరియు విద్యార్థినులకు మెహందీ వేయు కార్యక్రమాన్ని సూర్యాపేట ఖమ్మం రోడ్ లో కల దారుల్ ఉలూమ్ మహిళా మదర్సాలో ప్రారంభించామని ఇట్టి సదవకాశాన్ని సూర్యాపేట పట్టణ మరియు పరిసర ప్రాంతాల మహిళలు మరియు యువతులు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుల రివ్వ్యూ మీటింగ్ నిర్వహించిన యువనేత జూపల్లి అరుణ్ కుమార్.



- చిన్నంబావి అక్షర విజేత మార్చ్ 22

చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దదగడ గ్రామంలో జూపల్లి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ బాబు కాంగ్రెస్ పార్టీ నాయకుల రివ్వ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగానే ప్రభుత్వ నిరుద్యోగుల కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అన్ని కులాల యువకులకు 60% నుండి 80% వరకు ప్రభుత్వ సబ్సిడీ ల తో 4లక్షల వరకు బ్యాంక్ ల ద్వార ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఇది ఎప్పటినుండో చదువుతూ ఉద్యోగాలురాని నిజమైన నిరుద్యోగులకు,కష్టపడి పనిచేసే యువతకు అందేలా చూడాలని నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వం చేస్తున్న అన్ని సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అవగాహన అయ్యేలా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మరియు యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి

**- రక్తదాన శిబిరం క్యాంపు ఆర్గనైజర్ డాక్టర్ మణికంఠ గౌడ్**

అక్షర విజేత...

నారాయణపేట/ మక్తల్



మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణలో నేడు సినీ నటుడు గ్లోబస్టార్ హీరో రామ్ చరణ్ జన్మదిన సందర్భంగా అభిమాన సంఘం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు మెగా రక్తదాన వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగి 45 కేజీల బరువు ఉన్న యువతీ,యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయగలరని నారాయణపేట జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కిషన్ కోరారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున రక్తదానం చేయాలని రామ్ కిషన్ కోరారు. మీరు ఇచ్చే ఒక రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తహీనత,గర్భిణీ తల్లులకు అత్యవసర సమయంలో ఎంతో సహాయపడుతుందని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కిషన్, క్యాంపు ఆర్గనైజర్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. మరిన్ని వివరాలకు 9866841185, 7093810825 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు..ఎస్ఐ గోవర్ధన్

అక్షర విజేత నల్లబెల్లి




నేటి నుంచి ప్రారంభం అవుతున్న క్రికెట్ ఐపీఎల్ మ్యాచ్ లలో సులభంగా డబ్బు సంపాదించడం కోసం యువత క్రికెట్ బెట్టింగ్స్, ఆన్లైన్ గేమ్స్ కి పాల్పడుతున్నారని,

క్రికెట్ బెట్టింగ్తో ఆర్థికంగా దెబ్బతిని, ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు తీసుకుంటున్నారని యువత వీటికి దూరంగా ఉండాలని కోరారు.ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని నల్లబెల్లి ఎస్ఐ గోవర్దన్ హెచ్చరించారు.

## ఇల్లంతకుంటలో హజ్రత్ ఆలీ షాహిద్ ఇఫ్తార్ విందు



అక్షర విజేత ఇల్లంతకుంట:

మండల కేంద్రంలో హజ్రత్ అలీ షాహిద్ అయిన సందర్భంగా లబ్బైక్ యా రాసులల్లా యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం చెప్పట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో సముస్లిం సోదరులు సోదరీమణులు, యూత్ సభ్యులు, ఎండి.సమీర్,ఎండి.ఆశ్వక్,ఎస్.కె ఇమ్రాన్ ఆలీ,ఎస్.కె అజ్మత్, ఎండి.సుమేర్,ఎండి.సల్లు,ఎండి.జమీర్,ఎండి.ఫైజాన్,ఎండి.సోహెల్,ఎండి.శహేబాజ్, ఎండి.సుమేర్,ఎండి.ఇమ్రాన్,ఎస్.కె ఓవైజ్,ఎస్.కె రయ్యన్ పాల్గొనడం జరిగింది.

## ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్..

**-కలెక్టర్ తేజస్ లాల్ పవర్..**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి




సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ రోడ్ లో గల కాకతీయ హైస్కూల్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షను, నిర్వహించిన తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు.ప్రశ్న పత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో వచ్చార, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీటి వసతి, విద్యుత్తు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. జిల్లాలో 11901 విద్యార్థులకు గాను 11876 మంది విద్యార్థులు హాజరుకాగా 25 మంది గరిహాజరయ్యారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సూర్యాపేట తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ శ్రీహరి ఉన్నారు.

## ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో వేణుమాధవరావు




అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట్ రూరల్ యేండ్లపాలి జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆర్డీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షను, నిర్వహించిన తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు.ప్రశ్న పత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో వచ్చార, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీటి వసతి, విద్యుత్తు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు ఆర్డీవో సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. జిల్లాలో 11901 విద్యార్థులకు గాను 11876 మంది విద్యార్థులు హాజరుకాగా 25 మంది గరిహాజరయ్యారని కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంట సూర్యాపేట తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ శ్రీహరి ఉన్నారు.

## 'సినారె' మెచ్చిన బాలకవి 'గరిపెల్లి నవీన్'




నేటి రాజన్న సిరిసిల్ల జిల్లా మహాకవి డా. సి. నారాయణ రెడ్డి పుట్టి పెరిగిన ప్రాంతం, అక్షరాలు దిద్దుకున్న నేల. బాల్యంలో జలకాలు అడుకున్న మానేటి అలల తీరం. అక్కడి నుండి ఆయన వేసిన సాలులో నడుస్తున్న వారు సినారె తరువాతి తరం నుండి నేటి బాలల తరం వరకు ఉన్నారు. అది మా నారాయణ రెడ్డి గారు అందించిన స్ఫూర్తి%ౌ% ఆయన పేరు తలచుకుని ఎదిగిన తరాల దీప్తి. అలా బాల్యం నుండే తండ్రి ప్రోత్సాహం, తల్లి అందించిన చైతన్యం కలగలవగా ఆరవ తరగతిలోనే అందమైన కవిత్వం రాసిన బాలకవి గరిపెల్లి నవీన్. 'గరిపెల్లి' పేరువినగానే తెలుగు బాల సాహిత్య వికాసకారుల మదిలో మెదిలే పేరు గరిపెల్లి అశోక్, అవును ఈ బాలకవి నవీన్ అచ్చంగా శ్రీ గరిపెల్లి అశోక్ %-% శ్రీమతి సరోజనల చిన్నకొడుకు.పెద్ద కొడుకు నాగరాజుకు కూడా తండ్రిలాగే నిరంతరం పుస్తక సాంగత్యం అబ్బింది. లండన్‌లో ఉండే నాగరాజు పిల్లలు కూడా పుస్తకాలు వదిలిపెట్టరట. గరిపెల్లి నవీన్ 17, నవంబర్, 1987న దుబ్బాకలోని అమ్మమ్మ ఇంట్లో పుట్టాడు. ప్రభుత్వ ఉద్యోగి అయిన తన తండ్రి ఏ పల్లెటూరు బడిలో పనిచేశాడో అదే బడిలో చదువుకున్నాడు. దంత వైద్యంలో ఆర్థోడాంటిక్స్ లో ఎం.డి. చదివి స్వర్ణ పతకం సాధించాడు. ప్రస్తుతం సొంతంగా ఆసుపత్రి నిర్వహిస్తున్నాడు.గరిపెల్లి నవీన్‌ది ఆయన కుటుంబంలో మూడవ తరం సాహిత్య వారసత్వం. తాత ఎలిమెల్లి బాల రాజయ్య (తల్లి తండ్రి) అరవయ్యవ దశకంలో అనేక కథలు రాసిన రచయిత. తండ్రి గరిపెల్లి అశోక్ తొలి పుస్తకం ఆయన చదువుకున్న కామారెడ్డి కళాశాల పక్షాన 1977లో 'నాంది'గా అచ్చయ్యింది. అప్పుడు ఆయన ఇంటర్మీడియట్ చదువుతున్నారు. 1997 ప్రాంతంలోనే చిన్నచిన్న కవితలు చెప్పడం మొదలుపెట్టిన నవీన్ తన పుస్తకాన్ని తండ్రికంటే ఇంకొద్దిగ ముందుగా పదవ తరగతి చదువుతున్నప్పుడే అచ్చువేసుకోవడం విశేషం. నవీన్ 'చిన్నారి పొన్నారి చిరుతకూకటినాడు' కవిత్వ రచన ప్రారంభించగా, నాగరాజు కూడా బాల్యంలో, తరువాత ఫార్మా కంపనీలో పనిచేస్తున్న సమయంలో పలు విషయాలపై, తన వృత్తి విషయంపై వ్యాసాలు రాశాడు.1997లో మారసం స్వతంత్ర్య భారత స్వర్ణోత్సవం సందర్భంగా యాభై మంది బాల బాలికలతో 'స్వర్ణ భారతికి బాల భారతి కవితా నీరాజనం' పేరుతో విశేష కవిసమ్మేళనం నిర్వహించింది. ఆనాడు కవి సమ్మేళనంలో బాల కవిగా తన కవిత వినిపించి శ్రోతలచేత శషబాష్ అనిపించుకున్నాడు. అంతకు ముందే తిరుగనరి వేదాంత సూరి నేతృత్వంలోని 'మొగ్గ' శీర్షికలో కవితలు అచ్చయినప్పటి నుండి మళ్ళీ వెనుతిరిగి చూడలేదు. అనేక విషయాలు, అంశాలు, సమస్యలపై బాల్యంలోనే బలమైన గొంతుకగా కవిత్వం రాశాడు. ప్రముఖ కవులు జూకంటి జగన్నాథం, డా.నలిమెల భాస్కర్‌లు అంతేవాసిత్వం మరింతగా నవీన్ మెరుగులు దిద్దుకునేలా బాల్యంలోనే తోడ్పండింది. ఈ సమయంలోనే మహాకవి సినారె రాక సందర్భంగా మారసం రాష్ట్రస్థాయి కవితల పోటీ నిర్వహించగా అందులో నవీన్ తొలి బహుమతి గెలిచి సినారె దృష్టిని ఆకర్షించాడు. బహుమతి సందర్భంగా సినారె నవీన్ భుజం పైన చేయి వేసి మెచ్చుకోవడమే కాక ఆ కవితను వినిపించి ఆశీస్సులు అందించారు. అచ్చయిన నవీన్ తొలి పుస్తకం 'మొలక', మారసం పక్షాన పాతూరి మహెందర్ రెడ్డి, పెద్దింటి అశోక్, పాత వాసు-శ్రీధర్, చింత రాజు, మంద సురేశ్‌లు ఈ పుస్తకాన్ని తెచ్చారు. కాగా నవీన్ దీనిని తన కవిత్వపు మొక్కకు జవసత్వాలిచ్చిన డా. నలిమెల భాస్కర్, జూకంటి జగన్నాథం, డాక్టర్ పత్తిపాక మోహన్ లకు అంకితం చేశాడు. సినారె "%ౌ%ఉదీయమాన కవిత నవీన కిరణ కాంతులతో భాసించే లక్షణాలు" ఇతని కవితల్లో ఉన్నాయంటారు.ప్రకృతి మొదలుకుని మానవ తప్పిదాల వరకు, బడి మొదలు తాను చూసిన గుడి, ఇల్లు, ఊరు, వాడా ఇలా అన్నింటిని చక్కగా కవిత్వం చేశాడు నవీన్.





# వెలుగు వెంకన్న మాజీ కౌన్సిలర్ పవిత్ర రంజాన్ మాసం ముస్లీం సోదరుల ఇఫ్తార్ విందు





**-తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**- వైస్ చైర్మన్ వ్యవసాయ మార్కెట్ గట్టు శ్రీనివాస్**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట పట్టణం 48వ వార్డ్ లోని తాజా మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లీం సోదరులతో ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లితెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ... ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు ఫలించాలని ఆకాంక్షిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని మతాలు సమాన గౌరవం ఉంటుందని మత సామరస్యం నెలకొంటుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు పవిత్రంగా భావించే రంజాన్ పండుగ సందర్భంగా చేసే కఠోర ఉపవాస దీక్షలు శాస్త్రీయ మరియు ఆధ్యాత్మిక చింతనతో చేస్తారని అన్నారు. అల్లా ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. భారతదేశం సెక్యులర్ దేశమని బిన్నత్వంలో ఏకత్వం గా ఉన్న దేశమని అని రంగన్న పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు..

# నమ్మకమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలి





**-సంధ్య శారీస్ అండ్ మ్యాచింగ్ సెంటర్ ను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

మేనేజ్మెంట్ అందరు కూడా ధన్యవాదాలు నాణ్యమైన వస్త్రాలను విక్రయిస్తూ నమ్మకమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లికొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డు కాసరబాద్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సంధ్య మ్యాచింగ్ అండ్ శారీ సెంటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందాలంటే నాణ్యత ముఖ్యమని నాణ్యమైన వస్తువులను విక్రయించగలిగితే వినియోగదారుల నమ్మకాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, దుకాణ నిర్వాహకురాలు సంధ్య, కాంగ్రెస్ నాయకులు అబ్బాస్, రెబల్ శ్రీనివాస్, పిడమర్తి ప్రసాద్, పిడమర్తి శంకర్, సైదులు, రవీందర్, విజయ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు



# సూర్యాపేట బీజేపీలోకి అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో బారి చేరికలు...అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి





అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

దేశాన్ని ప్రగతి పథంపై పరుగులు పెట్టిస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ పాలన, బిజెపి సిద్ధాంతాలు నచ్చి హుజుర్నగర్ నియోజకవర్గం, గరిడేపల్లి మండలం, రాయినిగూడెం గ్రామం నుండి కా%శీ%పాటి రాజు, కంపాటి లీల, కడప చంద్రకళ, సైదులు, రాములు, రామచంద్రయ్య, సుశీల, బాలు, అరుణ్ కుమార్, సంపత్, సంతోష్, మహేష్, సునీత సుమారు 60 కుటుంబాల నుండి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలోకి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది...ఇటి కార్యక్రమంలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు పోకల వెంకటేశ్వర్లు, జెనెగల శ్రీనివాసు, చిత్తలూరు సోమయ్య, సుందర రమేష్, సాగర్ రెడ్డి, మన్నెం మట్టారెడ్డి, మలిగంటి శ్రీను, రాధాకృష్ణ, గంగాధర్, బుడిగ వెంకన్న, జనార్ధన్ రెడ్డి, తాళ్ల నరేష్, నర్సింగ్ వినయ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

